క్లుప్తంగా

నేటి నుంచి ఉత్సవాలు



దామరగిద్ద: మండలంలోని మద్దెల్‌బీడ్‌లో వెలసిన ఊరడమ్మమాత, బాపన్‌పల్లి గ్రామంలో వెలసిన గజలేశ్వరి మాత ఉత్సవాలు సోమవారం సాయంత్రం నుంచి ప్రారంభం కానున్నాయి. మంగళవారం ఉదయం పల్లకీసేవ, సాయంత్రం జెల్దిబిందె, బోనాలు నిర్వహించనున్నారు. బుధవారం రెట్టపట్ల క్రీడలు నిర్వహిస్తారు. ఆయా గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

మహిళ, ఇద్దరు పిల్లలు అదృశ్యం



పాన్‌గల్: వివాహిత మహిళ ఇద్దరు పిల్లలతో అదృశ్యమైన సంఘటనపై ఆదివారం కేసు న మోదైనట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఆయ న వివరాల ప్రకారం.. వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన చెన్నమ్మ(30)కు పాన్‌గల్‌కు చెందిన ఉల్లంగొండ్ల స్వామితో 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వారికి కూతురు సాత్విక (12) సాయిచరణ్(09), మణిచరణ్(07) సంతానం ఉన్నారు. భార్యాభర్తలకు మధ్య సంసారం విషయంలో తరుచు గొడవలు జరుగుతుండేవి. ఈ విషయంలో పెద్దల సమక్షంలో పంచాయితీలు పెట్టి నచ్చచెప్పారు. ఈనెల 17న ఉదయం భర్తతో గొడవ పడి తల్లిగారింటికి వెళ్లి, 19న పాన్‌గల్‌కు వచ్చింది. భర్త పనిమీద 20న బయటికి వెళ్లగా, చెన్నమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త ఇంటికి వచ్చే సరికి ఇళ్లు తాళం వేసి ఉంది. చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఫోన్ చేయగా ఇద్దరు కుమారులతో కలిసి తాను ఎక్కడికో వెళ్తున్నానని చెప్పి ఫోన్ స్విచ్ఆఫ్ చేసింది. ఆదివారం ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

కొత్తపేటలో వ్యక్తి అదృశ్యం



వ్యక్తి అదృశ్యం కావడంతో ఆదివారం కేసు నమోదైనట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మండలంలోని కొ త్తపేట గ్రామానికి చెందిన గద్వాల పరమేష్(36) పెయింటర్‌గా పని చేస్తూ ఐదేళ్ల క్రితం ప్రమాదంలో కుడి కన్ను పోయింది. అప్పటి నుంచి మతిస్థిమితం లేకుండా తిరుగుతున్నాడు. తరుచుగా ఇంటి నుంచి వెళ్లి నెల, రెండు నెలలకు మళ్లీ ఇంటికి వచ్చేవాడు. ఇదే క్రమంలో జనవరి 20న మామ వరుసైన మౌలాలితో కలిసి వనపర్తికి కలర్ కోసం వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. గతంలో మాదిరిగానే తిరిగి ఇంటికి వస్తాడనుకున్నారు. నేటికి తిరిగి రాలేదు. తెలిసిన వాళ్ల ఇండ్లలో, బంధువుల ఇళ్లలో ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. అతని భార్య జ్యోతి ఆదివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

గడ్డివాము దగ్ధం

దామరగిద్ద: ఈదురు గాలులకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఒకదానికొకటి తగిలి మంటలు చెలరేగడంతో విద్యుత్ స్తంభం సమీపంలో ఉన్న గడ్డివాము దగ్ధమైన సంఘటన శనివారం సాయంత్రం మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు బాధిత రైతు వివరాల ప్రకారం.. మండలంలో మద్దెల్‌బీడ్ గ్రామానికి చెందిన అలంగిరి వెంకటప్ప తన వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభానికి సమీపంలో జొన్న సొప్ప, వేరుశనగ పొట్టు, కంది పొట్టు వరిగడ్డి వాము వేశాడు. శనివారం వీచిన ఈదురు గాలులకు వేలాడుతున్న విద్యుత్ తీగలు నిప్పులు చెరిగి గడ్డివాముపై పడ్డాయి. దీతో రూ.25 వేల పశుగ్రాసం బూడిదపాలైంది.

ఐకేపీ ఉద్యోగి మృతి

పాన్‌గల్: మండల కేంద్రంలోని ఐకేపీలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న దివ్యాంగుడు గోప్లాపూర్ గ్రామ వాసి గంధం చిన్నరాములు(తేజ)(34) గుండె పోటుతో ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. ఉదయం ఇంటి దగ్గర కాలకృత్యాల అనంతరం ఛాతిలో నొప్పి రావడంతో స్పృహతప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు గమనించి వెంటనే జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించగా, మార్గమధ్యలోనే మృతి చెందాడు. చిన్నరాములుకు భార్య జ్యోతి, కూతురు ఉన్నారు. భార్యాభర్తలు ఇద్దరూ దివ్యాంగులు కావడంతో పాటు నిరుపేద కుటుంబం. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ధ్యానంతో జ్ఞాపకశక్తి పెంపు



ఖిల్లాఘనపురం: ప్రతి ఒక్కరు రోజుకు కొంత సమయం ధ్యానం చేయడం వల్ల జ్ఞాపక శక్తి పెరిగి, మానసిక ప్రశాంతత లభిస్తుందని హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ మండల కో ఆర్డినేటర్ దీర్ఘాయువు అన్నారు. మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ, రామచంద్ర మిషన్‌ల ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ కార్యక్రమం ఆదివారం ముగిసింది.

వేసవి దుక్కులతో ఎంతో మేలు



అచ్చంపేట శివారులో ట్రాక్టర్‌తో వేసవి దుక్కి దున్నుతున్న రైతు

- లోతుగా దున్నడంతో చీడపీడల నివారణ
- వర్షం నీరు లోతుకు చేరే అవకాశం
- తెగుళ్ల నివారణకు ఉపయోగం
- గొర్రెలు, ఆవు ఎరువుతో సేంద్రియ వ్యవసాయం

మాగనూర్: వేసవి దుక్కులు పంట పొలాలకు మేలు చేస్తాయి. నాగళ్ల సాళ్లతో భూమి వదులుగా మారి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. చీడ పీడల ప్రభావం తగ్గి పంట దిగుబడులు పెరుగుతాయి. ప్రస్తుతం అక్కడక్కడ పడుతున్న చిరుజల్లులతో మండలంలోని రైతులు వేసవి దుక్కులు దున్నుతున్నారు. పొలాల్లో మిగిలిన వ్యర్థాలను కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారడంతో పాటు మట్టిని పెకలించడం ద్వారా భూమిలో గాలి శాతం పెరుగుతుంది.

పంటలకు మేలు..

మండలంలోని సుమారు 33,686.04 ఎకరాల్లో రైతులు వివిధ పంటలు సాగు చేస్తుంటారు. ఏటా ఫిబ్రవరి నుంచి మే వరకు పొలాలు ఖాళీగా ఉంటాయి. ఏప్రిల్, మే నెలల్లో ఆడపాదడపా జల్లులు పడుతుంటాయి. ఈ దశలో పొలాలను 25 నుంచి 75 సెంటీమీటర్ల లోతులో దుక్కిదున్నితే తొలకరి పైరు వేసుకునేందుకు అనువుగా ఉంటుంది. ఇందులో భాగంగా నాగళ్లు, ట్రాక్టర్లతో రైతులు దుక్కి దున్నుతున్నారు. ఫలితంగా కలుపు మొక్కలు పైకి లేచి ఎండకు మాడిపోతాయి. భూమిలో వివిధ దశలో ఉండే పురుగు పైకి రావడంతో వాటిని పక్షులు తినేస్తాయి. దీంతో పంట కాలంలో పురుగుల సంతతి కనుమరుగై పైరుకు మేలు జరుగుతుంది. వేసవి దుక్కుల వల్ల మొక్కల వేరు వ్యవస్థ బలపడి పోషకాలు అందుతాయని అధికారులు పేర్కొంటున్నా రు. భూమి స్థితిని బట్టి దున్నడం వల్ల లోతైన పొరల్లో నేల గుల్లబారి వర్షం పడినప్పుడు భూమి పొరల్లోకి వెళ్లి పైరుకి నీటి ఎద్దడి లేకుండా కాపాడుతుందన్నారు.

దున్నకుంటే నష్టాలు..

కోతల తర్వాత దుక్కి దున్నకుండా వదిలేయడంతో భూమి గాలిని పీల్చుకునే శక్తి కోల్పోతుంది. దుక్కి దున్నకపోవడంతో లోతైన పొరల నుంచి నీరు ఆవిరైపోతుంది. కలుపు మొక్కలు పెరిగి భూమిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూసారాన్ని తగ్గిస్తాయి. విత్తడానికి వారం, పది రోజుల ముందు దుక్కులు తయారు చేయడం వల్ల ఆశించినంత దిగుబడి రాకుండా పోతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు.

జీవాల మంద ఆపితే దిగుబడి అధికం..

గతంలో ఎండాకాలం పొలాల్లో జీవాల మందను ఉంచేవారు. వాటి మలమూత్రాలు పంటల ఎదుగుదలకు ఉపయోగపడుతుందని రైతులు ఇలా చేసేవారు. ప్రస్తుత రోజుల్లో పశుగణాలు తగ్గి పొలాల్లో మందను కట్టేయడం తగ్గిపోయింది. కొన్ని గ్రామాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది. పశువులు, గొర్రెల నుంచి వచ్చే సేంద్రియ ఎరువుల వల్ల పంటల ఎదుగుదలకు ఉపయోగపడి దిగుబడి అధికంగా ఉంటుందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఇంటి ఆవరణలో లేదా పొలాల వద్ద సంవత్సరం పొడవునా నిలువ చేసిన పశువుల ఎరువులను ఎండాకాలంలో పొలాల్లో పోయాలి. వర్షాలు పడిన తర్వాత ఆ ఎరువులను నేలపై చల్లి ట్రాక్టర్‌తో దున్నడంతో మట్టిలో బాగా కలిసిపోతాయి.దీంతో పంటలకు అవసరమైన పోషకాలు అందుతాయి.

వరి కొయ్యలు కాల్చొద్దు..



వరి కొయ్యలను పొలంలో కలియదున్నితేనే పంటకు మేలు, పంట దిగుబడి పెరుగుతుంది. కాని రైతులు పట్టించుకోవడం లేదు. వరికొయ్యలను కాల్చితే భూసారం తగ్గడంతో పాటు పంట దిగుబడి కూడా తగ్గే ప్రమాదముంది. పొలాలను వేసవిలో దున్నుకోవాలి. దీంతో నేలలో ఉన్న పురుగులు చనిపోతాయి. రైతులు జీలుగ విత్తనాలు వేస్తే భూములు సారవంతం అవుతాయి.

– పోలాప్ప, మండల వ్యవసాయ అధికారి

ఆరేపల్లి చెరువు నీటి తరలింపు



ఆరేపల్లి చెరువులో తగ్గిన నీటిమట్టం

- చేపలు పట్టేందుకు నీటి విడుదల
- అడుగంటుతున్న భూగర్భ జలాలు
- వేసవిలో తాగునీటి ఎద్దడికి అవకాశం
- అధికారులు స్పందించాలని వినతి



చెరువు నుంచి కిందికి వదులుతున్న నీరు

ఆత్మకూర్: అసలే వర్షాలు కురియక అంతంత మాత్రమే ఆరేపల్లి చెరువులో నీరు చేరింది. వారం రోజులుగా చెప్పాపెట్టకుండా చెరువులోని నీటిని అక్రమ పద్ధతిలో వృథాగా కిందికి వదులుతుండడంతో చెరువు ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంది. ఆత్మకూర్ మండల పరిధిలోని ఆరేపల్లిలో సుమారు 2,500 పైగా ప్రజలు నివసిస్తున్నారు. దాదాపు వెయ్యి నివాసగృహాలు ఉండగా, వందకుపైగా బోర్లు ఉన్నాయి. ఆ బోర్ల సహాయంతోనే నీటి అవసరాలను గ్రామస్తులు తీర్చుకుంటున్నారు. చెరువు ఖాళీ అయితే ఆరేపల్లిలో తాగునీటి కష్టాలతో స్థానికులు అల్లాడి పోవాల్సిన పరిస్థితి దాపురించనుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అక్రమంగా నీటి తరలింపు..

చెరువుకింద పంటలు పండించేందుకు అంటూ కొందరు సాగునీటిని అక్రమ పద్ధతిలో వదులుకుంటున్నారని అధికారులు పేర్కొంటున్నారు. నీరు వదులుతున్నది రైతులా.. మరెవరైనా అన్న విషయా న్ని మాత్రం అధికారులు గోప్యంగా ఉంచుతున్నా రు. ఎవరి ప్రయోజనాల కోసం ఉన్న నీటిని వదిలేసి చెరువును ఖాళీ చేయిస్తారు? అంటూ స్థానికులు మండిపడుతున్నారు. చెరువులో నీరుతగ్గితేనే చేపలు పట్టేందుకు అనువుగా ఉంటుందని కొందరు మత్స్యకారులు చెప్పాపెట్టకుండా నీటిని వదులుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో తాగునీటి కష్టాలు ఎదురయ్యే అవకాశాలున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెరువులోని నీటిని వదలడంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి బోర్లలో నీరు రాక వేసవిలో తాగునీటి కష్టాలు తప్పవని స్థానికులు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి చెరువు నీటి విడుదలను నిలిపేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి రథోత్సవం



లక్ష్మీనరసింహస్వామి వారి రథోత్సవం

ఖిల్లాఘనపురం: మండలంలోని సోళీపురంలో ఆదివారం మధ్యరాత్రి నిర్వహించిన శ్రీలక్ష్మీనరసింహ యోగానందస్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారి మహోత్సవాల్లో బాగంగా ఈ నెల 19 నుంచి ఉత్సవాలు నిర్వహించారు. ఆదివారం మధ్యరాత్రి స్వామివారిని తేరుపైకి చేర్చి భక్తులు పెద్ద సంఖ్యలో పోటాపోటీగా రథాన్ని ముందుకు లాగుతూ స్వామివారి నామాన్ని స్మరించారు. తేరుగడ్డ వరకు లాగి అక్కడ పూజలు నిర్వహించి తిరిగి దేవాలయం దగ్గరకు తీసుకొచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థావళి కార్యక్రమంలో భాగంగా స్వామివారిని, పాదుకలను గ్రామంలో ఊరేగింపు చేశారు. అనంతరం దేవాలయం దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోనేరులో చక్రస్నానం చేయించి దేవాలయం లోకి చేర్చారు. దేవాలయం దగ్గర అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామి వారి మాలాధరణ చేసిన స్వాములు దీక్షను విరమించారు. దాతల సహకారంతో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయం ఆవరణలో దుకాణాలు ఏర్పాటు చేశారు.

ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన



చిన్నపొర్లలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూరు: మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో ఆదివారం ఘనంగా దేవత విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని చెరువు కట్ట ప్రాంతంలో వాల్మీకి మహర్షి, సీతారాముల విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. వేడుకలలో ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రవిందర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్, రాజు, అనిల్, అంజప్ప పాల్గొన్నారు.

మహనీయుల జాతర కరపత్రాల విడుదల



కొత్తకోట: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 26న సాయంత్రం 4 గంటలకు జరగనున్న 'మహనీయుల జాతర' కరపత్రాలను కొత్తకోట చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహం దగ్గర కన్వీనర్, బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు మాసన్న ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ మహనీయుల జాతరను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి జన్నంపల్లి వినోద్ కుమార్, మాసన్న, కొత్తకోట హమాలీ సంఘం నాయకులు యాదయ్య, శీను, కుర్మన్న, మహేష్, గిరి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో అవినీతిని అరికట్టాలి

కృష్ణా: మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో అవినీతితో పాటు దళారుల ఆగడాలు అరికట్టాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం 'సాక్షి'లో వచ్చిన 'కొనుగోలు కేంద్రాల్లో దళారుల దోపిడీ'అనే వార్తకు స్పందించిన కేవీపీఎస్ నాయకులు కొనుగోలు కేంద్రాల్లోని రైతులతో వారు మాట్లాడారు. అవినీతి విషయంపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కనీసం టెంట్ కానీ, అక్కడి రైతులకు తాగునీరు కాని, ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. రైస్ మిల్లుల యజమానులు బస్తాకు 2 కేజీల ధాన్యం కమీషన్‌గా తీసుకుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో కలెక్టర్ తగు చర్యలు తీసుకోకపోతే రైతులకు అండగా ఉండి తమ సంఘం నుంచి పోరాటం చేస్తామన్నారు.

భగవద్గీత పఠనంతో జ్ఞానం సిద్ధిస్తుంది



ఆత్మకూర్: త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఆధ్వర్యంలో మండలంలోని తూంపల్లిలో భగవద్గీత ప్రచార ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య ప్రబోధనంద యోగీశ్వరులు సందేశాలను, భగవద్గీత శ్లోకాలను వినిపించారు, భగవద్గీత పఠనంతో జ్ఞానం, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కొత్తకోట ప్రబోధసేవాసమితి నిర్వహకులు విజయభాస్కర్‌రెడ్డి, పురుషోత్తం, మాసన్న, వేణుగోపాల్, బాలకృష్ణ పాల్గొన్నారు.


అప్రమత్తతతో ప్రమాదాలకు చెక్



అగ్నిమాపక వారోత్సవాల ముగింపులో అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఆత్మకూర్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా వారం రోజులుగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు ఆదివారంతో ముగిశాయి. స్థానిక అగ్నిమాపక కార్యాలయంలో చివరిరోజు సిబ్బంది విన్యాసాలు ప్రదర్శించారు. ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విన్యాసాలతో క్లుప్తంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావ్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల బారిన పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వారం రోజుల పాటు ప్రధాన కూడళ్లు, గ్రామాల్లో ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అనంతరం వారోత్సవాల కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కృష్ణ, బీమేశ్వర్‌రెడ్డి, సంజీవరెడ్డి, నాగార్జున్, శ్రీనునాయక్, నర్సింహారెడ్డి, రాముడు, సందీప్‌రెడ్డి, భానుచందర్‌రెడ్డి, వెంకటనర్సయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ధ్యేయం




ఆత్మకూర్: రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని రైతుల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని నాయకులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఆరేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ ఛైర్మన్ లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్ఎంపీపీ కోటేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో రహ్మతుల్లా, పరమేష్, తులసీరాజ్, శ్రీను, రైతులు ఉన్నారు.

ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారం


వనపర్తిటౌన్: జిల్లా కేంద్రంలోని 12వ, వార్డు రాజనగరంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న 33/11 కేవీ విద్యుత్ లైన్ సమస్య ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో పరిష్కారమైందని ఆదివారం ఆ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల నాటి సమస్యను ఏ నా యకుడు పట్టించుకోలేదని, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇచ్చిన హామీ మేరకు పరిష్కరించడంతో ఆనందం వ్యక్తం చేశారు.

మజ్జిగ పంపిణీ



ఆత్మకూర్: ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా వాసవీ క్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్నట్లు వాసవీ క్లబ్ జాతీయ నాయకులు పద్మావతి, విజయ్‌కుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం ఇన్‌చార్జి పులిమామిడి రమేష్, ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ నీలేష్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీరామట్రేడర్స్ వద్ద వాసవీ క్లబ్, వనితాక్లబ్ అధ్యక్షులు ఎలిశెట్టి గాయత్రి, రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి సూరంపల్లి శ్రీవిద్య, భరత్‌ల యశ్వంత్, గాయత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు.

కొనసాగుతున్న కబడ్డీ పోటీలు



అమరచింత: మండలంలోని ఈర్లదిన్నెలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ సందర్భంగా నిర్వహిస్తున్న ఓపెన్‌టూ ఆల్ కబడ్డీ పోటీలు కొనసాగుతున్నాయి. కబడ్డీ పోటీలకు వెస్ట్ గోదావరి, అనంతపురం, ప్యాప్లి, రంగారెడ్డి, బైంసా, గద్వాల, నారాయణపేట, వనపర్తి జిల్లాల నుంచి మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. కబడ్డీ పోటీలు చూసేందుకు క్రీడాకారులు తరలివస్తున్నారు. మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండో బహుమతి రూ.40 వేలు, మూడో బహుమతి రూ.30 వేలు, నాల్గో బహుమతి రూ.20 వేలు, ఐదో బహుమతి రూ.10 వేలు, ఆరో బహుమతి రూ.5 వేలు అందించనున్నారు. సోమవారం పోటీలు ముగుస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వాహనాల తనిఖీ

నారాయణపేట టౌన్: పట్టణంలో ఏఎస్ఐ అంజిలయ్య ఆధ్వర్యలో ఆదివారం ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. బ్రీత్ అన్‌లైజర్‌తో డ్రంకెన్ కండీషన్ తనిఖీ చేశారు. పట్టుబడిన నలుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఏఎస్ఐ తెలిపార. పోలీసులు, వాహనదారులు పాల్గొన్నారు.

ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం విడ్డూరం

వనపర్తి: ఓటు బ్యాంకు రాజకీయాలు, హిందువులపై దాడులు చేయించి లబ్ధి పొందాలనుకోవడం విడ్డూరమని హిందూవాహిని వనపర్తి టౌన్ కన్వీనర్ నందు అన్నారు. ఆదివారం బెంగాల్‌లో జరుగుతున్న దాడులపై వనపర్తి పట్టణ శివాజీ మహారాజ్ చౌరస్తా వద్ద బెంగాల్ సీఎం మమతాబెనర్జీ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్ వెంకటేష్, వినయ్, అర్జున్, కార్తిక్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తపల్లి: మండలంలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2011–2012 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను శాలువా, పూలమాల, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.

ఏసు బోధనలు ఆచరణీయం



మూలమల్ల చర్చిలో ప్రసంగిస్తున్న పాస్టర్

ఆత్మకూర్/అమరచింత: ఈస్టర్‌డేను పురస్కరించుకుని ఆదివారం ఆత్మకూర్‌తో పాటు మండలంలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసుక్రీస్తు మరణంను జయించి తిరిగి లేచిన దినమని, ఎంతో పర్వదినమని పాస్టర్లు వివరించారు. అనంతరం చర్చిల్లో భక్తిగీతాలు ఆలపించారు. ఊరూరా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పాస్టర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.

- అమరచింత మండల కేంద్రంతో పాటు సింగంపేట, మస్తీపురం, నందిమల్ల గ్రామాల్లో క్రైస్తవ సోదరులు ఈస్టర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కల్వరిగుట్ట వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమరచింతలోని ఎంబీ కర్మేల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



పాన్‌గల్: మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన చిన్నపాగపార్వతమ్మకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్‌సాగర్, మాజీ సర్పంచ్ జయరాములుసాగర్ అందజేశారు. సీఎం సహాయ నిధి పేద వర్గాలకు వరంలాంటిదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యసాగర్, కాంగ్రెస్ నాయకులు గొబ్బూరి రమేష్, లంకలరాజు, శ్యామ్‌గౌడు, హేమవర్ధన్, కుర్మయ్య, ఆశన్న, శేఖర్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

వనపర్తి రూరల్: డా. బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీరంగాపురం మండల కేంద్రంలో 10వ తరగతి పూర్తి అయ్యి పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో అంబేడ్కర్ యువజన సంఘం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం



మరికల్: ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో ఆదివారం మండలంలో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడ్డాయి. పెద్దచింతకుంట, మరికల్, ఇబ్రహీంపట్నం, కన్మనూర్, జిన్నారంలో విద్యుత్ స్తంభాలతో పాటు చెట్లు నెలకొరగడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్ తీగలు రహదారులపై పడటంతో 5 గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ తీగలను సరిచేసి కరెంట్‌ను పునరుద్ధరించారు. ఎండిన వరి ధాన్యం వర్షానికి తడవకుండా కాపాడుకునేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



కొత్తకోట రూరల్/మద్దూరు: వరంగల్ జిల్లాలో ఈ నెల 27న నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అన్నారు. ఆదివారం పెద్ద మందడి మండలంలోని, మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి, గట్లఖానాపూర్, స్కూల్ తండా, వెల్టూర్ గ్రామాలలో రజతోత్సవ సన్నాహక సమావేశంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేణుయాదవ్, మాజీ జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, విట్ట శివర్ధన్ రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, శివగౌడ్, తిరుపతయ్య, చంద్రయ్య, సతీష్, రఘువర్ధన్‌రెడ్డి, వెంకటేష్, హన్మంత్, కృష్ణా రెడ్డి, వెంకటయ్య, యాదయ్య, రమేశ్వర్ రెడ్డి, బందెన్న, బుచ్చన్న, గోపాల్ , అశోక్ ఉన్నారు.

- మద్దూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు రజతోత్సవ సభ పోస్టర్ విడుదల చేశారు. మండలాధ్యక్షుడు గోపాల్, రాములు, నారాయణ, మహేందర్, నర్సింహ, బాల్‌రెడ్డి, విఠల్, బాల్‌చందర్, హబీబ్ పాల్గొన్నారు.

ఆలయానికి భారీగా విరాళాలు

ఆత్మకూర్: ఆత్మకూర్ పట్టణంలోని రాజవీధిలో పెద్దమ్మతల్లి ఆలయ పునఃనిర్మాణానికి భక్తులు భారీగా విరాళాలు అందజేశారు. శ్రీలక్ష్మి ఇండస్ట్రీస్ అధినేత రమేష్‌శెట్టి రూ.1.16 లక్షలు, భాగ్యలక్ష్మి రైస్ మిల్ నీలేష్, సింగం ఉదయ్ రూ.1.21 లక్షలు, జయలక్ష్మి ట్రేడర్స్ తిరుపతిరెడ్డి రూ.1.01, శ్రీరామ రైస్‌మిల్ వెంకటేష్‌శెట్టి రూ.75వేలు విరాళాలు నిర్వాహకులకు అందజేశారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జనార్దన్

వనపర్తిటౌన్: రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆదేశాల మేరకు చీర్ల జనార్దన్ సాగర్‌ను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదివారం చీర్ల జనార్దన్‌కు చిన్నారెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ చీర్ల జనార్దన్ 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉన్నాడని, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, శ్రీనివాసపురం ఉప సర్పంచ్‌గా, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పని చేశారని గుర్తు చేశారు. డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఉన్నారు.